నమస్తే తెలంగాణ | www.ntnews.com

# విశాఖలో 25 కిలోల డ్రగ్స్ పట్టివేత

## బ్రెజిల్ నుంచి వచ్చిన కంటైనర్‌లో గుర్తింపు

హైదరాబాద్, మార్చి 21 (నమస్తే తెలంగాణ) : విశాఖ తీరంలో అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా గుట్టు రట్టయింది. బ్రెజిల్ నుంచి విశాఖలోని ఓ ప్రైవేటు ఆక్వా ఎక్స్‌పోర్ట్స్‌కు వచ్చిన కంటైనర్‌లో 25 వేల కిలోల మత్తుపదార్థాలు ఉన్నట్టు సీఐబీ అధికారులు గుర్తించారు. సమాచారం మేరకు ఢిల్లీ సీబీఐ అధికారులు.. విశాఖలోని సీబీఐ, కస్టమ్స్ అధికారులను అప్రమత్తం చేశారు. ఈ క్రమంలోనే రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు. ఆ కంటైనర్‌ను పట్టుకొన్నారు. ఆపరేషన్ గరుడలో భాగంగా అధికారుల బృందం ఈ భారీ ఎత్తున డ్రగ్స్‌ను సీజ్ చేసింది. విశాఖలోని కన్సిగ్నీ పేరుతో ఓ ప్రైవేటు కంపెనీకి 25కిలోల చొప్పున 1000 బ్యాగుల్లో డ్రగ్స్ నింపి సరఫరా చేసినట్టు తెలుస్తున్నది. జర్మనీలోని హ్యాంబర్గ్ మీదుగా ఈ నెల 16న ఆ కంటైనర్ విశాఖ చేరినట్టు సీబీఐ అధికారులు గుర్తించారు. 19న సీబీఐ బృందం సరకును పరిశీలించింది. అందులో మాదకద్రవ్యాలు ఉన్నట్టు తెలుసుకొని.. పరీక్షకు తీసుకెళ్లినట్టు తెలిసింది. బ్రెజిల్ అడ్రస్, ఇక్కడి విశాఖ ప్రైవేటు కంపెనీ కన్సిగ్నీ పేరు ఆధారంగా సీబీఐ అధికారులు కేసు నమోదు చేశారు.

# జనావాసాల మధ్య మద్యం షాపులా?

## విద్యార్థిని పిటిషన్‌పై ప్రభుత్వానికి హైకోర్టు తాఖీదులు

హైదరాబాద్, మార్చి 21, (నమస్తే తెలంగాణ): హైదరాబాద్, హయత్‌నగర్ నుంచి సాహెబ్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై జనావాసాల మధ్య మద్యం షాపునకు ఎలా అనుమతించారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. సాయి యువ బార్‌అండ్ రెస్టారెంట్ ఏర్పాటుపై ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు ఎక్సైజ్, హోంశాఖల ముఖ్యకార్యదర్శులు, జీహెచ్‌ఎంసీ, ఎక్సైజ్‌శాఖ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రాచకొండ పోలీస్ కమిషనర్, హయత్‌నగర్ ఎస్‌హెచ్‌ఓలు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. తమ కాలనీలో నివాసాల మధ్య ప్రధాన రహదారిపై బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటుకు అధికారులు అనుమతి ఇవ్వడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని పేర్కొంటూ ఆరో తరగతి విద్యార్థిని ఆర్ వైష్ణవి రాసిన లేఖను హైకోర్టు సుమోటోగా స్వీకరించింది. ఈ పిల్‌ను చీఫ్‌జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్‌తో కూడిన డివిజన్ బెంచ్ గురువారం విచారించింది. సదరు బార్‌కు సుమారు 70 మీటర్ల దూరంలోనే పలు పాఠశాలలు, కాలేజీలు ఉన్నాయని, విద్యార్థులు ఇండ్లకు వెళ్లేప్పుడు ఇబ్బందిగా ఉందని, కోచింగ్‌కు వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు ఒంటరిగా వెళ్లాల్సివస్తున్నదని ఆ బాలిక వివరించింది. ఈ కేసు విచారణ నాలుగు వారాలకు వాయిదా పడింది.

# ప్రణీత్‌రావు పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్, మార్చి 21,(నమస్తే తెలంగాణ): ఎస్ఐబీలో రికార్డులు ధ్వంసం చేసి ఆధారాలు లేకుండా చేశారనే అభియోగాల కేసులో కింది కోర్టు ఇచ్చిన పోలీస్ కస్టడీని సవాల్ చేస్తూ స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) డీఎస్పీ ప్రణీత్‌కుమార్ అలియాస్ ప్రణీత్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కేసు విచారణ లో ఉండగా కస్టడీని సవాల్ చేయడాన్ని తప్పుపడుతూ జస్టిస్ జి రాధారాణి ఉత్తర్వు లిచ్చారు.

# అలంపూర్‌లో విజయుడి ఎన్నికపై పిటిషన్

హైదరాబాద్, మార్చి 21, (నమస్తే తెలంగాణ): రాష్ట్ర శాసనసభకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో జోగులాంబ గద్వాల్ జిల్లా అలంపూర్ నుంచి బీఆర్ఎస్ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందిన విజయుడు ఎన్నికను సవాల్ చేస్తూ బీఎస్పీ అభ్యర్థి ప్రసన్నకుమార్ ఎన్నికల పిటిషన్ దాఖలు చేశారు. ఉండవల్లి మండలం పుల్లూరు పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న విజయుడు తన ఉద్యోగానికి రాజీనామా చేయకుండానే అలంపూర్ నియోజకవర్గం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు విజయుడి ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను గురువారం జస్టిస్ బీ విజయసేన్ రెడ్డి విచారణ జరిపారు. తదుపరి విచారణను ఏప్రిల్ 18కి వాయిదా వేశారు.

# కాళ్ల కడియాల కోసం తల్లీకూతురు గొడవ

- మనస్తాపంతో పురుగుల మందు తాగిన కూతురు
- మహబూబ్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలింపు
- అర్ధరాత్రి అనుమానాస్పదంగా బాత్‌రూంలో మృతి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, మార్చి 21 : కాళ్ల కడియాల కోసం తల్లీకూతురు గొడవపడ్డారు. మనస్తాపానికి గురైన కూతురు ఎనిమిది రోజుల క్రితం ఆత్మహత్యకు యత్నించింది. దవాఖానలో చికిత్స పొందుతున్న ఆమె బుధవారం అర్ధరాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటు చేసుకున్నది. సీఐ స్వామిగౌడ్ కథనం మేరకు.. భూత్పూరు మండలం కొత్తూరుకు చెందిన రాజమ్మ, నాగమ్మ తల్లీకూతుళ్లు. నాగమ్మ (26)కు భర్త చెన్నయ్యతో పాటు పాప, బాబు ఉన్నారు. అయితే తల్లి రాజమ్మ తన కాళ్ల కాడియాలను కూతురు నాగమ్మకు కొన్ని రోజుల కిందట ఇచ్చింది. తన కడియాలు ఇవ్వాలని కూతురిని అడగడంతో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి గొడవపడ్డారు. ఈ క్రమంలో ఈనెల 14న కూతురు నాగమ్మ మనస్తాపానికి గురై పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానకు తరలించారు. ఐసీయూలో చికిత్స పొందుతున్న ఆమె మృతదేహం బుధవారం రాత్రి టాయిలెట్‌లో కన్పించింది. వైద్యులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు వచ్చి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు. అయితే తల్లే కూతురిని బాత్‌రూంలోకి తీసుకెళ్లి హత్య చేసిందా? అన్న కోణంలోనూ విచారిస్తున్నారు.

# కంటి దవాఖానలో ఫార్మాసిస్ట్ చేతివాటం

- రోగులకు అందించాల్సిన మందులు బహిరంగ మార్కెట్‌లో విక్రయం
- టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు.. రూ. 81 వేల విలువైన మందులు సీజ్

వరంగల్ చౌరస్తా, మార్చి 21: వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో ఫార్మాసిస్ట్ చేతివాటం ప్రదర్శించాడు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు అందించాల్సిన మందులను బహిరంగ మార్కెట్‌లో విక్రయించాడు. టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడులు చేయడంతో బండారం బయటపడింది. పోలీసులు, డ్రగ్ కంట్రోలర్ తెలిపిన వివరాల ప్రకారం.. తలకోటి నరేందర్ వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో ఓపీ ఫార్మాసిస్ట్‌గా సుమారు 33 ఏండ్లుగా పనిచేస్తున్నాడు. దవాఖానలో ఎక్కువ మంది ఓపీ సేవలు వినియోగించుకున్నట్టు, వారికి వైద్య పరీక్షల అనంతరం వైద్యులు సూచించిన మందులను రెండింతలు నమోదు చేసి ఉచితంగా పంపిణీ చేసినట్టు రికార్డుల్లో నమోదు చేశాడు. మిగిలిన మందులను గుట్టుచప్పుడు కాకుండా హైదరాబాద్‌కు చెందిన బలరాందాసు ద్వారా బహిరంగ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకున్నాడు. బుధవారం వరంగల్ జిల్లా డ్రగ్ కంట్రోలర్ అరవింద్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు, ఇంతేజార్‌గంజ్ పోలీసుల సహకారంతో నిర్వహించిన దాడుల్లో రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిపోయాడు. అధికారుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులు తలకోట నాగేందర్, బలరాం దాసులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. మందులను కాశీబుగ్గలో నిల్వ చేసి అక్రమంగా బహిరంగ మార్కెట్‌లో విక్రయించినట్టు తేలింది. రూ. 69,360 విలువైన 34 బాక్సుల యాంటీ బయాటిక్ టాబ్లెట్స్, రూ.11,484 విలువైన 240 కంటి చుక్కల మందు బాటిల్స్, మొత్తం సుమారు రూ.80,844 విలువైన మందులను స్వాధీనం చేసుకున్నారు.

# మెట్‌పల్లిలో దళిత సంఘాల ఆందోళన

## జడ్పీటీసీ భర్తను అరెస్ట్ చేయాలని డిమాండ్

మెట్‌పల్లి, మార్చి 21: జడ్పీటీసీ భర్త, కాంగ్రెస్ నాయకుడి దాడిని నిరసిస్తూ గురువారం దళిత సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్‌లో దళిత సామాజిక వర్గానికి చెందిన తండ్రీ కొడుకులపై దాష్టీకానికి పాల్పడిన జడ్పీటీసీ భర్త కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డితోపాటు అతనికి సహకరించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మెట్‌పల్లిలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం డీఎస్పీకి వినతి పత్రం అందజేశారు. దళితులను కులం పేరిట దూషిస్తూ దాడులకు పాల్పడ్డ నేర చరిత్ర ఉన్న శ్రీనివాస్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని కోరారు.

# కొండగట్టు ఆలయ ఉద్యోగులకు మెమోలు

- రికార్డుల నిర్వహణ, పర్యవేక్షణ లేకపోవడమే కారణం

మల్యాల, మార్చి 21: జగిత్యాల జిల్లా కొండగట్టు అంజన్న దేవస్థానంలో దుకాణాల లీజు వ్యవహారంలో గోల్‌మాల్‌కు సంబంధించి దేవాదాయశాఖ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. 'కొండగట్టు లీజులో గోల్‌మాల్' అంటూ ఈ నెల 18న 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితమైంది. ఈ క్రమంలో దేవాదాయ కమిషనర్ హన్మంతరావు ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ జ్యోతి, అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ కొండగట్టులో విచారణ చేపట్టారు. రికార్డుల నిర్వహణ, పర్యవేక్షణ సరిగా లేకపోవడం, విధుల్లో అలసత్వంప్రదర్శనకు పర్యవేక్షకుడితోపాటు సీనియర్ అసిస్టెంట్‌కు ఈవో టంకశాల వెంకటేశం మెమోలు జారీ చేశారు. 48 గంటల్లోగా వివరణను ఇవ్వాలని పేర్కొన్నారు.

# Format-C2

(for political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of candidates set up by the party

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors.Vs.Union of India & Anr.)

Name of Political Party: **BHARAT RASHTRA SAMITHI**

*Name of the Election: **BYE- ELECTION TO TELANGANA STATE LEGISLATIVE COUNCIL FROM MAHABUBNAGAR LOCAL AUTHORITIES' CONSTITUENCY**

Name of the State/~~UT~~: **TELANGANA**

| 1<br>Sl. No. | 2<br>Name of Constituency | 3<br>Name of candidate | 4<br>(A)Pending criminal cases | | 5<br>(B)Details about cases of conviction for criminal offences | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | Name of Court, case No. & Status of the cases(s) | Sections of the Acts concerned & brief description of offence(s) | Name of Court & date(s) of orders(s) | Description of offence (s) & Punishment imposed | Maximum Punishment Imposed |
| 1 | **MAHAUBUB NAGAR LOCAL AUTHORITIES'** | **NAVEEN KUMAR REDDY** | 1.Crime No:164/2024 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 504 and 506 Insult intended to provoke criminal breach of peace, Criminal intimidation | **-NA-** | **-NA-** | **-NA-** |
| | | | 2.Crime No:151/2023 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 141, 448, 323, 147 r/w 149 IPC Assembly of 5 or more people is considered as unlawful assembly, House trespass voluntarily causing hurt, rioting, if an member of an unlawful assembly | | | |
| | | | 3. Crime No:151/2023 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 307,504 r/w 34 IPC and 3(i)(r)(s), 3(v) SC ST POA Act Attempt to murder, insult intended to provoke breach of peace and SC/ST POA Act. | | | |
| | | | 4.Crime No:116/2022 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 447 504, 506 r/w 3(i)(r)(f) of SC/ST POA Act. Criminal trespass, Criminal intimidation, Special Act of SC/ST | | | |
| | | | 5.Crime No:226/2021 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 447 427 Criminal trespass, damage | | | |
| | | | 6.Crime No:97/2021 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 447, 427 506 r/w 34 IPC Criminal trespass Mischeif Criminal intimidation | | | |
| | | | 7.Crime No:177/2020 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 447, 427, 506 IPC Criminal trespass damage | | | |
| | | | 8.Crime No:148/2020 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 447, 427 r/w 34 IPC and Section 3(1)(f) of SC/ST POA Act Criminal trespass, mischief, Special Act of SC/ST | | | |
| | | | 9.Crime No:79/2019 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 107 Cr.P.C. Security for keeping the peace in other cases, likely to commit breach of peach or public tranquility. | | | |
| | | | 10.Crime No:17/2019 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 447, 427, IPC3 (1) (f)(g) of SC/ST POA Act Criminal trespass criminal intimidation, SC/ST Special Act | | | |
| | | | 11.Crime No:382/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 419, 420, 468, 471, 342 and 506 r/w 34 IPC Cheating by person, cheating, Forgery for the purpose of cheating using as genuine a forged document which is known to be fored wrongfully confine any person, criminal intimidation. | | | |
| | | | 12.Crime No:320/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 341,506 r/w 34 IPC and section 3 of SC/ST POA Act Cheating, Criminal intimidation, SC/ST POA Act | | | |
| | | | 13.Crime No:319/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 420, 447, 323, 506 r/w 34 IPC Cheating, Criminal trespass, voluntarily causing hurt, criminal intimidation. | | | |
| | | | 14.Crime No:281/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 420, 506 r/w 34 IPC and 386 IPC Cheating, criminal trespass criminal intimidation extortion by putting a person in a fear of death or grievous hurt | | | |
| | | | 15.Crime No:280/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 420,506 r/w 34 IPC Cheating Criminal intimidation | | | |
| | | | 16.Crime No:279/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 447, 341, 427, 506 r/w 34 IPC Criminal trespass, wrongfully restraining any person mischief | | | |
| | | | 17.Crime No:256/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 420,506 r/w 34 IPC and section 3(1)(f)(g) of SC/ST POA Act Cheating-Criminal trespass criminal intimidation, SC/ST Special Act | | | |
| | | | 18.Crime No:254/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 420,506 r/w 34 IPC Cheating-Criminal Intimidation | | | |
| | | | 19.Crime No:253/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 420,506 r/w 34 IPC and Section 3(1) (f) (g) of SC/ST POA Act Cheating, Criminal trespass criminal intimidation, SC/ST Special Act | | | |
| | | | 20. Crime No:252/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 420, 506 r/w 14 IPC and section3(1)(f)(g) of SC/ST POA Act Cheating, criminal trespass, criminal intimidation SC/ST Special Act | | | |
| | | | 21.Crime No:249/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/s 420IPC Cheating | | | |
| | | | 22.Crime No:248/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 341,506 r/w 34 IPC Wrongfully restraining any person, criminal intimidation mischief | | | |
| | | | 23.Crime No:246/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 420, 447, 506 IPC Cheating, Criminal trespass Criminal intimidation | | | |
| | | | 24.Crime No:245/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S. 341, 506 IPC Wrongfully restraining any person, criminal intimidation | | | |
| | | | 25.Crime No:244/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar | U/S 341,427, 506 r/w 34 IPC Wrongfully restraining any person, criminal intimidation mischief | | | |